# విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 23 ఫిబ్రవరి 2025

8 పేజీలు

### అదాని ప్రయోజనాలు కాపాడేందుకే

## మోడి అమెరికాకు వెళ్లాడు

- సనాతన ధర్మం పేరుతో బిజెపి అజెండాను మోస్తున్న పవన్ కళ్యాణ్
- నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం పోరాటం ఉధృతం చేయాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆగమేఘాలపై అమెరికాకు వెళ్ళింది కేవలం ఆదానే ప్రయోజనాలను కాపాడేందుకనే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీవ్రంగా విమర్శించారు శనివారం స్థానిక బైరాగి పట్టిన సిపిఐ కార్యాలయంలో తిరుపతి జిల్లా కార్యవర్గ సమావేశం ఎ.చిన్ని రాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచన విధానం మొత్తం కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడేందుకు తమ శక్తి మించి పని చేస్తున్నా డని ఈ దేశ ప్రజల ప్రయోజనాలను గాలికి వదిలేసారని ట్రంప్ మోడీ సమక్షంలో తీవ్రంగా మాట్లాడుతున్న కనీసం నోరు కూడా మెదప కుండా భారత దేశ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా మోడీ వ్యవహరించడానికి తీవ్రంగా తప్పుపడుతూ ఘాటుగా విమర్శించారు.

- వార్త మెయిన్‌లో

## నేడు తిరుపతికి ముఖ్యమంత్రి రాక

**విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు తిరుపతికి రానున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్ల మెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ కుమారుని వివాహానికి ముఖ్య మంత్రి హాజరుకానున్నారు. ఉదయం 11 గంటలకు తిరుపతి విమా నాశ్రయం చేరుకోను న్నారు.

2

### దిగుబడి రాక - ధర లేక

# కుదేలైన అన్నదాత

**విశాలాంధ్ర - ఐచ్చినాయుడు కండ్రిగ :** ఎన్నో అవరోధాలు ఎదుర్కొని ఆరుకాలాలపాటు అష్టకష్టాలుపడి శ్రమించి చెమటోర్చి పండించిన పంటకు చివరకు అమ్ముకోవడానికి రైతులు కుదేలవుతున్నారు దిగుబడి తగ్గిన నేపథ్యంలో కనీసం మద్దతు ధరకైనా ధాన్యం విక్రయించాలనుకుంటే సరైన ధర రాక,వరి ధాన్యపు రైతు దిగులు చెందుతున్నారు.ఈ ఏడాది వ్యవసాయం కొనసాగిస్తున్న వరి పంట రైతులకు భంగపాటు తప్పలేదు. ఖరీఫ్ సీజన్ లో మండలంలోని కొండ ప్రాంతపు గ్రామాల రైతులు ముందస్తుగా నెలవాయి, కమ్మవారి పాలెం, కల్లివెట్టు, తలారివెట్టు, గ్రామాల రైతులు వరి పంట సాగు చేస్తారు, మరికొన్ని గ్రామాల రైతులు వర్షాధారంతో నీళ్ల నిల్వలు పరిస్థితిని బట్టి వ్యవసాయ పనులకు సిద్ధం చేసుకునేవారు, ఏది ఏమైనా రైతులు తప్పనిసరి వ్యవసాయం కొనసాగించాలి, వ్యవసాయం కొనసాగించిన ప్రకారం అకాల వర్షాలతో పంటలు నారుమడి దశలో కొంత దెబ్బతిన్నాయి, తుఫాను తాకిడిని అధిగమించి రైతులు వరి పంట కొనసాగించారు, పంట కాల పరిమితి రావడంతో పంటకు సరైన దిగుబడి ఆశించిన స్థాయిలో రాలే ఈ ఏడాది కరీఫ్ చేసిన ప్రారంభమైనప్పటి నుంచి అధిక వర్షాలు కారణంగా రైతులు కష్టాలు ఆరంభమయ్యాయి, గతంలో ఎన్నడు లేనివిధంగా ప్రతినెల 23 అల్పపీడనాల కారణంగా అధిక వర్షాలు కురిసాయి, దీంతో ఈ ఏడాది వరి దిగుబడి గణనీయంగా తగ్గింది గత ఏడాది ఎకరానికి 30 బస్తాల వరకు రైతు సమకూర్చాడు, ఈ ఏడాది వరి దిగుబడి ఎకరాకు 15 బస్తాలు లేక ఇరవై బస్తాలు కూడా రావడం కష్టమైపోతుందని రైతు వాపోయాడు, ఒక ఎకరాలు ధాన్యం పండించడానికి రైతు వేల రూపాయలు ఖర్చు పెట్టిన అధిక వర్షాల కారణంగా సగటున ఒక ఎకరానికి 10 నుంచి 15 బస్తాల వరకు దిగుబడి తగ్గింది. ఉన్నదానినైనా మంచితరకు అమ్ముకుందామంటే ధర దళారులంతా సిండికేట్ గా మారి ధర తగ్గించడంతో రైతులు లబోదిపోమంటున్నారు, ఈ మండలంలో మూడు రకాల వరి ధాన్యాలు మాత్రమే పంట కొనసాగించారు, యి ధాన్యం రకాలు బి.పి.టి లు అడిగేవారు లేక 1500 రూ కే అమ్ముకోవాల్సిన దుస్థితి, 1638 వరి రకం కె.ఎన్.ఎం రకాలు 1638 రూ మాత్రమే ధర పలుకుతున్నది. అర్.ఎన్.ఆర్ షుగర్ లెస్, 1820 రూ ప్రైవేట్ దళారులు పొలాల్లో కొనుగోలు చేస్తున్నారు, పంట ఆరుదలైతే వరి బస్తా 78 కేజీలు కొనుగోలు చేస్తున్నారు, నెమ్ములు మీదైతే 80 కేజీలు

2లో

## వైభవం... కైలాసనాథుని ధ్వజారోహణం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళప స్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు రమ్మంటూ సకల దేవతా గణాలకు స్వాగ తం పలుకుతూ శనివారం సాయంత్రం కైలాసనాథుని ధ్వజారోహణం కార్యక్ర మం వైభవంగా సాగింది. ముక్కంటి భక్తులు సమర్పించిన చీరలతో స్వామివారి ధ్వజస్తంభం వద్ద ధ్వజం ఎగుర వేశారు. ధ్వజారోహణం పూర్తయిన తరువాత స్వర్ణముఖి నదీ జలాలతో త్రిశూలాన్ని శుద్ధి చేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు భక్తకన్నప్ప ధ్వజారోహణంతో అంకురార్పణ జరిగిన సంగతి తెలిసిందే. రెండవ రోజున శ్రీకాళహస్తీశ్వరునికి ధ్వజారోహణం శాస్త్రోక్తంగా నిర్వహిం చారు.

2

## బ్యాంకులో ఇంటి దొంగలు

### - ఖాతాదారుల నగలను కొల్లగొట్టి రూ.2.35 కోట్లు లూటీ

**విశాలాంధ్ర- సత్యవేడు:** సత్యవేడు నియోజవర్గం నాగలాపురం యూనియన్ బ్యాంకులో పనిచేస్తున్న ఇద్దరూ ఇంటి దొంగల దోపిడీ వ్యవహారం బయట పడింది.బ్యాంకులో ఖాతాదా రులు తనకా పెట్టిన నగలను కొల్లగొట్టి రెండు కోట్ల 35 లక్ష రూపాయలను కాజేశారు.ఇటీవల బ్యాంకులో ఆడిటింగ్ జరగడంతో బ్యాంకులో పనిచేస్తున్న బ్యాంక్ మేనే జర్,అసిస్టెంట్ మేనేజర్ చేతివాటం బట్టబయల య్యాయి.పైగా ఆడిట్లో బ్యాంక్ అధికారుల నగల గోల్మాల్ నిర్ధారణ కావడంతో

2

## మోడి అమెరికాకు వెళ్లాడు

**(మొదటి పేజీ తరువాయి)** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆగమేఘాలపై అమెరికాకు వెళ్ళింది కేవలం అదానే ప్రయోజనాలను కాపాడేందుకనే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీవ్రంగా విమర్శించారు శనివారం స్థానిక బైరాగి పట్టిన సిపిఐ కార్యాలయంలో తిరుపతి జిల్లా కార్యవర్గ సమావేశం ఎ.చిన్ని రాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచన విధానం మొత్తం కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడేందుకు తమ శక్తి మించి పని చేస్తున్నా డని ఈ దేశ ప్రజల ప్రయోజనాలను గాలికి వదిలేసారని ట్రంప్ మోడీ సమక్షంలో తీవ్రంగా మాట్లాడుతున్న కనీసం నోరు కూడా మెదప కుండా భారత దేశ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా మోడీ వ్యవహరించడానికి తీవ్రంగా తప్పుపడుతూ ఘాటుగా విమర్శించారు.

## ధ్వజారోహణం

**(మొదటి పేజీ తరువాయి)** ఇందులో భాగంగా స్వామి వారి గర్భాలయానికి ముందు భాగాన ఉన్న ధ్వజస్తంభం వద్ద గంగాభవానీ సమేత పరమశివుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఉత్సవమూర్తులను ఉంచారు. ఈ ఉత్సవ మూర్తులను దివ్యాబరణాలతో అలంకరం చారు. ఆలయ పురోహితులు, అధికారులు శాస్త్రోక్తంగా ధ్వజా రోహణానికి పూజా ద్రవ్యాలను అందజేశారు. ఇక ధ్వజారోహణానికి అవసరమైన పూజా సామాగ్రిని, సారెను ఉభయదారులు అందజేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామి, అమ్మవార్లకు వివిధ రకాల పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ధ్వజారోహణం తిలకించడానికి విశేష సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి, బొజ్జల బృందమ్మ, రంగినేని చెంచయ్యానాయుడు, విజయకుమార్, ఆలయ డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వెండి అంబారీలపై శివపార్వతుల పురవిహారం:మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం ముక్కంటి ఆలయంలో స్వామి వారి ధ్వజారోహణం కార్యక్రమం పూర్తయిన తరువాత గంగాభవానీ సమేత పరమేశ్వరుడు ఒక వెండి అంబారీపై... జ్ఞానప్రసూనాంబ అమ్మదవారు మరో వెండి అంబారీపై అధిష్ఠించి పురవిహారం చేశారు. శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి, చండికేశ్వరుడు, వినాయకుడు, భక్తకన్నప్ప వీరిని అనుసరించారు. మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య పురవిహారం చేస్తున్న శివ, పార్వతులను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కాగా స్వామి, అమ్మవార్ల పురవిహారం సందర్భంగా వివిధ కళారూపాలు ప్రదర్శించారు.

## ఇంటి దొంగలు

**(మొదటి పేజీ తరువాయి)** తిరుపతి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం బ్రహ్మయ్య దీనిపై నాగలాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ గోల్మాల్కు బ్యాంక్ మేనేజర్ శేఖర్ తిరువరాజ్,డిప్యూటీ మేనేజర్ అరవ సూర్యతేజ పాల్పడ్డట్టు ఫిర్యాదులో పేర్కొనడంతో నాగలాపురం పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేసినట్టు తెలిసింది.కాగా ప్రజలు తమ అవసరాల నిమిత్తం బ్యాంకుల్లో వారి నగలను తాకట్టు పెట్టి రుణం తీసుకోవడం సర్వసాధారణమే.అయితే ఇలా బ్యాంకులో తాకట్టు పెట్టిన నగలను అదే బ్యాంకులో పని చేసే అసిస్టెంట్ మేనేజర్ సూర్యతేజ కన్నేశాడు. బ్యాంకు లాకర్ లోని 37 బ్యాగ్గుల నగలను మొదటగా తీసుకెళ్లి తన స్నేహితుల ద్వారా మళ్లీ అదే బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.1.31 కోట్లు దోచుకున్నారు.రెండవసారి 30 బ్యాగుల నగలను తీసుకెళ్లి పుత్తూరులో కొన్ని ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెట్టి రూ.1.04 కోట్లను చేశారు.ఈ నేపథ్యంలో గతవారం ఈ సమాచారం వెలుగులోకి రావడంతో బ్యాంకు ఉన్నతాధికారులు బ్యాంకులో ఆడిట్ నిర్వహించి ఆరోపణలపై వివరాలు సేకరిం చారు. ఈ ఆడిట్ ద్వారా దోపిడి నిజమని నిర్ధారణ కావడంతో యూని యన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం బ్రహ్మయ్య నాగలాపురం పోలీసులకు ఫిర్యాదుచేశారు.జాతీయ బ్యాంకులో ఇంత పెద్ద మొత్తంలో ఇంటి దొంగలే దోపిడీకి పాల్పడడం ఈ ప్రాంతంలో ఇదే తొలిసారి.ఈ సంఘటనతో నాగలాపురం పరిసర ప్రాంతం ఒక్క సారిగా ఉలిక్కిపడింది.బ్యాంకులో గోల్మాల్ వ్యవహారం బయటపడటంతో నగలు తాకట్టు పెట్టిన ఖాతాదారులు గత వారం రోజులుగా బ్యాంకు వద్ద క్యూకట్టి తాము తాకట్టు పెట్టిన నగల భద్రత ఇతర వివరాలను బ్యాంకులను సంప్రదించి అడిగి తెలుసుకుంటున్నారు.యూనియన్ బ్యాంకులో పనిచేస్తున్న అసిస్టెంట్ మేనేజర్,మేనేజర్లే ఖాతాదాలకు సంబంధించిన నగలను లాకర్ నుంచి దొంగలించి ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల్లో తాకట్టు పెట్టి దోపిడీకి పాల్పడడంపై ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు.పైగా సీసీ కెమెరాల నిఘా నీడలో బ్యాంకు కార్యకలాపాలు జరుగుతూ ఉంటుంది. అయితే ఇంతటి భద్రత,సీసీ కెమెరాల నిఘా ఉన్న ఖాతాదారులకు సంబంధించిన తాకట్టు పెట్టిన నగలను బ్యాంక్ అధికారులు ఎలా బయట తీసుకెళ్లారన్నది ప్రశ్నార్థకంగా మారింది.ఇటువంటివి మళ్లీ పునరావతం కాకుండా బ్యాంకు ఉన్నతాధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నట్టు ఖాతాదారులు కోరుతున్నారు.

## నేడు తిరుపతికి ముఖ్యమంత్రి రాక

**(మొదటి పేజీ తరువాయి)** తరువాత రేణిగుంట మండలం, తూకివాకం ఆర్పిఆర్ కన్వెన్షన్ సెంటర్ చేరుకొని నూతన వధూవరులను ఆశీర్వదించనున్నారు. తిరిగి 11 గంటల 40 నిమిషాలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని అక్కడనుండి నెల్లూరు జిల్లాలో జరుగు వివాహ కార్యక్రమాలకు హాజరవుతారు. ముఖ్యమంత్రి తిరిగి విజయవాడ, ఉండవల్లిలోని తన ఇంటికి చేరుకోనున్నారు.

## కుదేలైన అన్నదాత

**(మొదటి పేజీ తరువాయి)** గోతాం తో తరుగు పేరిట ప్రైవేట్ వ్యాపారస్తులు కొనుగోలు కొనసాగిస్తున్నారు, దీంతో చిన్న సహకార రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు, ఈ ఏడాది ఎకరాకు సుమారు 25 వేల రూపాయల వరకు ఆదాయం పడిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గత సంవత్సరంలో వరి పంట కే.ఎన్.ఎం 2,100 రూ, ఆర్.ఎన్.ఆర్ 2, 250 రూ రైతులకు గిట్టుబాటులో లభించాయి, దీంతో చిన్న సన్న కారు రైతులు అప్పట్లో రైతులకు కాస్త ఊరట లభిం చింది.వచ్చిన కొద్దిపాటి దిగుబడికి ధరలేక నష్టాలపాలయ్యారు. తెగుళ్ల అధిగమిస్తూ గట్టెక్కినా ఏదో విధంగా.. కొద్దో.. గొ ప్పో పండించిన పంటకు సైతం మద్దతు ధర దక్క లేదు. ఒక ఎకరా పంట సాగుకు సుమారు 25 వేల రూపాయల వరకు విపరీతమైన పెట్టుబడులతో వ్యవసాయం కొనసాగించారు, వర్షాధారం లేని పంట' ఎల్లి పైరు 'పొట్ట దశలోవర్షాలు తీవ్రస్థాయిలో కురవడంతో రైతులు దిగేలుపడ పోయారు, చేతికి వచ్చే సమయానికి అతి వృష్టి లేదా.. అనావృష్టి కారణంగా, వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగానే దిగుబడి నిపొందలేకపోయారు.ఈ సారి వరి పంటతో సైనా సరైనది గుబడి పొంది.. అ నుకూలమైన ధర వస్తుందని ఆశపడిన రైతులకు అడి యాశలే మిగిలాయి, పచ్చి దానిని ఆరబెట్టుకుని నిలువ చేసి అమ్ముకు ందామంటే వాతావరణం సహకరించక తక్కువ ధరకే అమ్ము కుంటు న్నారు, దిగుబడి లేక సరైన ధర రాక రైతులు లబోది బోమంటున్నారు, ఇదే అదునుగా కమిషన్ వ్యాపారులు చెప్పిందే రేటు గా మారింది మరోవైపు ప్రభుత్వం వరి ధాన్యాన్ని కొనుగోలు చేయ పోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రైవేట్ వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా రైతుల వద్ద వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు, గ్రామాలలో రైతులు ధాన్యంకోసం రాశులను పంట పొలాల రహదారులు పక్కన పోసి మద్దతు ధర కోసం కళ్ళు కాయలుకాసేలా చూస్తున్నారు, ఎప్పటికైనా ప్రభుత్వం దానికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ముక్కంటి బ్రహ్మోత్సవాలకు రూ.లక్ష విరాళం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో మహాశి వర్రాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తొట్టంబేడు మండ లంలో గల కజారియా పరిశ్రమ వారు శనివారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కజారియా పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే స్కౌట్స్ అండ్ గైడ్స్ లక్ష్యం

- విద్యాశాఖధికారి కెవిఎన్ కుమార్

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి:** పాఠశాల స్థాయిలో చదువుతున్న విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే స్కౌట్స్ అండ్ గైడ్స్ లక్ష్యమని జిల్లా విద్యాశాఖధికారి కెవిఎన్ కుమార్ అన్నారు. శ్రీకాళహస్తి సరస్వతి బాయ్ పురపాలక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న గైడ్ కెప్టెన్ ట్రైనింగ్ క్యాంపును క్యాంపును అయన సందర్శించారు. అనంతరం స్కౌట్స్ ఉద్యమ వ్యవస్థాపకులు లార్డ్ బౌంట్ బేడన్ పావెల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా విద్యాశాఖధికారి కెవిఎన్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సంఖ్యలో గైడ్ కెప్టెన్ ట్రైనింగ్ తీసుకోవడం శు భపరిణామని అన్నారు. ట్రైనింగ్ తీసుకున్న ప్రతి గైడ్ కెప్టెన్ పాఠశాల యూనిట్ ప్రారంభించి, విద్యార్థినులకు నైతికత, దేశభక్తి, సేవాభావం వంటి ఉన్నత లక్షణాలను అలవరిచేలా కృషి చేసి, ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో లీడర్ ట్రైనర్ శకుంతలమ్మ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం. కుప్పిరెడ్డి, అసిస్టెంట్ ట్రైనర్ ధనలక్ష్మి, ఎంఈఓ భువనేశ్వరి, కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి ఎం. జయరామ, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమీషనర్ ఎన్. కోటేశ్వరరావు, డిటీసీ సతీ సావిత్రి, స్కౌట్ మాస్టర్ హేమకుమార్, యూత్ చైర్మన్ అజారుద్దీన్, ఏఎంఓ శివశంకరయ్య, స్కౌట్ మాస్టర్లు యోగనందం, సుబ్రహ్మణ్యం, మహేంద్ర, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కమిటీలు ఏర్పాటు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : కాంగ్రెస్ పార్టీని ప్రజలకు చేరువ కావడంలో కొరకు పార్టీ పటిష్టతకు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడం కొరకు కమిటీల ఏర్పాటు చేయడం జరిగిందని తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ కమిటీకి నియామక పత్రాలను శనివారం జారీ చేశారు. తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు అయినటువంటి కాంగ్రెస్ కమిటీలలో పదవులు పొందిన నాయకులకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలగురవం బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలకు చేరువ కావడంలో కొరకు పార్టీ పటిష్టతకు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడం కొరకు కమిటీల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. (జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె.కరీముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులుగా జె.సురేంద్ర రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎస్.కె.రహంతుల్లా, నియోజకవర్గ కె.కె.సిసెల్ అధ్యక్షులుగా ఎస్.కె. ఫక్రుద్దీన్, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులుగా వై. నవీన్ కుమార్, రేణిగుంట మండల ఉపాధ్యక్షులుగా డి.నరసింహులు, రేణిగుంట మండల ప్రధాన కార్యదర్శిగా పి. గుణశేఖర్, రేణిగుంట మండల కార్యదర్శిగా బి.బాబు, శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎస్.కె.బాబు, శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ సెల్ యువజన అధ్యక్షులుగా ఎస్.కె.జులేషా, శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా ఎస్.కె.మహమ్మద్ ఉమర్, శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పఠాన్ అల్తాఫ్, శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా ఎస్.కె సలీం, శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ సెల్ యువత సంయుక్త కార్యదర్శిగా ఎస్.కె. సహమీర్, శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. కరీముల్లా నూతనంగా పదవులను పొందారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకుతోట రాహుల్, ముని రాజా,చందు, అజిత్, నాగరాజు, అరుణ్ పాల్గొన్నారు.


**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS:: GUNTUR**

**(Application for reference of a Dispute to Arbitration)**

**DISPUTE. No. 121/2023**

**Between:**

M/s. Chalapathi Chit Fund (P) Ltd., Guntur Rep. by its Manager/Foreman, Guntur. ...Disputant

Vs.

Mrs. Vigrahala Meena Kumari & 4 Others. ....Opponents

**To,**

**Opp.No-2:**Mr. S. Sunny David S/o.Yesu Dasu, W/as. Points Man B, S.C. Railway, Guntakal, Emp No.24511040081, O/o. S. M.R.1O1 ASPARI, S.C. Railway, Guntakal (Po), Ananthapur Dt.

**Opp.No-5:**Mr. Nadipi Rudra Prasad, S/o. Raja Ratnam,Prop:Fashion Feet, Tilak Road, Tirupathi.R/o.D.No.20-512, Satyanarayana Puram, Tirupathi.

Please take notice that the above Dispute is filed against Opponent No.2 and 5 of you and 3 others for Recovery of Claim Amount and the same is posted on **11.03.2025** for the Appearance of yours Before the Hon'ble Deputy Registramof chits, Guntur at **10.30 a.m.** If you fail on that day the matter will be heard and decided ex-party basis on the material available.

**(By the order of The Deputy Registrar of Chits)**

**Foreman/Manager**

**M/s. Chalapathi Chit Fund (P) Ltd., Guntur**

## విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగహాన కలిగి ఉండాలి

### – సీనియర్ సివిల్ జడ్జీ రాఘవేంద్ర

**విశాలాంధ్ర - కార్వేటినగరం:** విద్యార్థి దశనుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.సీ రాఘవేంద్ర అన్నారు. శనివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జీ మాట్లాడుతూ బాలకలపై వివక్షత తల్లిదండ్రుల నుంచే.....మొదలవుతున్నాయని. అధునాతన కాలంలో అలాంటి వాటికి తావివ్వకూడదన్నారు. బాలికలు పోక్సో చట్టంపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సెల్ఫోన్ల ద్వారా వచ్చే మెసేసజ్లకు బాలికలు దూరంగా ఉండాలని, వాటి ద్వారా సైబర్ నేరగాళ్లు అమ్మాయిలను మోసం చేసి హింసించే అవకాశం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు బాలికల రక్షణ కోసం ఉన్న చట్టాలను వారికి క్షుణ్ణంగా వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జడ్జీ పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలంటే వారికి తప్పనిసరి విద్య ఎంతో అవసరమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న నేటి సమాజంలో తల్లిదండ్రులు బాలికలను ఉన్నత చదువులకు పంపడానికి వెనుకాడుతున్నారని గుర్తు చేశారు. పురుషులకు దీటుగా రాణిస్తున్న మహిళలకు పూర్తి స్థాయి స్వేచ్ఛను కల్పించాలన్నారు. కొందరు తల్లిదండ్రులు అవివేకంతో ఆడ పిల్లలను ఉన్నత చదువులకు పంపడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎస్.ఐ రాజ్కుమార్, పంచాయతీ ఈఓ నాగరత్నమ్మ పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూతవాహనంపై...

## భూపతేశ్వరుడు పుర విహారం

### - స్వామి దర్శనంతో భక్తజన సందోహం పులకింత

**విశాలాంధ్ర- సత్యవేడు:** సత్యవేడు నియోజకవర్గ నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయంలో శనివారం భూతవాహనంపై భూపతేశ్వరుడు ఉత్సవమూర్తుల పుర విహారం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ కార్యనిర్వణాధికారి లత ఆధ్వర్యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఇందులో భాగంగా ఐదవ రోజు రాత్రి 7 గంటల సమయంలో భూతవాహనంపై భూపతేశ్వరుడు ఉత్సవమూర్తులు పురవీధుల్లో విహరించడంతో స్వామి దర్శనంతో భక్త జన సందోహం పులకించి పోయారు.వందలాది మంది భక్తులు స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి కర్పూర నీరాజనాల సమర్పించారు.అంతకు మునుపు శ్రీపార్వతీదేవి ఉత్సవ మూర్తులను అధీష్టించి పరిమళాలు వెదజల్లే పుష్పాలు,స్వర్ణ ఖచిత ఆభరణాలతో అందంగా అలంకరించి విశేష పూజలు చేసి మహాఆరతి సమర్పించారు.అనంతరం వేదమంత్రోత్సరణలు,మంగళ వాయిద్యాలు,కోలాట భజనలు భాణాసంచా శబ్దాల నడుమ భూత వాహనంపై అమ్మవారు మాడవీధులకుండా ఊరేగుతూ భక్తులను సమ్మోహనపరిచారు.ఈ నేపథ్యంలో ఉదయం 5 గంటలకు యాగశాల పూజ,10 గంటలకు శ్రీ పార్వతీ,పరమేశ్వరుల ఉత్సవ మూర్తులకు అభిషేకం,సాయంత్రం 4 గంటలకు యాగశాల పూజ,పూర్ణాహుతి క్రతువులు ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేయ గురుక్కల్ ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రాలు,మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా జరిగింది.భూత వాహన సేవ ఉభయదారుగా చెన్నైకి చెందిన జగన్నాథ్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు.ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని విద్యుద్దీపాలంకరణలు,దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు దేదీప్యమానంగా వెలుగొందుతోంది.ఈ నేపథ్యంలో ఆలయాన్ని సందర్శించిన భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సిబ్బంది దండపాణి,పరంధామ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

## ఇళ్ల మధ్య వైన్ షాపు ఏర్పాటుపై ప్రజా ఆగ్రహం.!

**విశాలాంధ్ర - తిరుపతి రూరల్:** లింగేశ్వర నగర్ పంచాయతీ పరిదిలో నివాస గృహాల మధ్య వైన్ షాప్ ఏర్పాటును ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. శనివారం వైన్ షాప్ ప్రారంభిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్న నిర్మాణం వద్ద స్థానికులు, మహిళలు కలసి వైన్ షాప్ ఏర్పాటు ను అడ్డుకున్నారు .విషయం తెలుసుకున్న లింగేశ్వర నగర్ సర్పంచ్ కోటేశ్వర రావు సంఘటన స్థలం కు వెళ్లి స్థానికులకు మద్దతుగా నిలబడ్డారు.. వైన్ షాప్ ఏర్పాటు కొరకు చేస్తున్న నిర్మాణం పనులు వెంటనే నిలిపివేయాలని సిబ్బంది ని ఆదేశించారు.. పంచాయితీ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రజల ఇబ్బందులను పట్టించుకో కుండా, ఎక్సైజ్ శాఖ, పోలీసు శాఖ, విద్యుత్ శాఖ అధికారులు. అనుమతులు మంజూరు చేయడం సరికాదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు .ప్రజల కు అండగా నిలబడతానని హామీ ఇవ్వడంతో స్థానికులు శాంతించారు.

## ఎస్వీయూ దూరవిద్య పరీక్షలు వాయిదా

**విశాలాంధ్ర - తిరుపతి:** ఎస్వీ యూనివర్సిటీ దూర విద్య పరీక్షలను ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేయడం జరిగింది. ఎస్వీయూ దూర విద్య పరీక్షలను ఫిబ్రవరి 24 నుంచి మార్చి15 వరకు జరగాల్సిన పరీక్షలను లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రంలో నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రభుత్వ టీచర్లు, ఉద్యోగులు దూరవిద్య పరీక్షలకు హాజరు కాలేమన్న అభ్యర్థన మేరకు దూరవిద్య విభాగ అధిపతి ఆచార్య తవమని గారు పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలియజేశారు. పరీక్షల నిర్వహణ తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

అనుపంబట్టు వద్ద మెమో రైలు ఢీకొని

## రైల్వే ఇంజనీర్ మృతి

### – కాంట్రాక్టర్‌కి గాయాలు

**విశాలాంధ్ర - తడ :** తమిళనాడు రాష్ట్రం తిరువళ్ళురు జిల్లా పొన్నేరి తాలూకా అనుపంబట్టు వద్ద మెమోరైలు ఢీకొని రైల్వే ఇంజనీర్ మృతి చెందగా కాంట్రాక్టర్ గాయాలపాలైన సంఘటన శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం పై సేకరించిన సమాచారం మేరకు తమిళనాడు ప్రాంతం కారైక్కాల్ కు చెందిన త్యాగరాజన్ ఎన్నూరు రైల్వే డిపార్ట్మెంట్లో ఇంజనీయర్‌గా పని చేస్తున్నాడని పొన్నేరి అనుపంబట్టు రైలు మార్గంలో రైలు పట్టాల పక్కన సిమెంట్ గోడలు నిర్మించే పనులను పరిశీలించేందుకు వచ్చిన త్యాగరాజన్ ను మరియు రైల్వే కాంట్రాక్టర్ పనులు చేస్తున్న శ్రీనివాసన్ లు రైలు పట్టాలపై నడిచి వెళుతుండగా శనివారం ఒంటిగంట ప్రాంతంలో గుమ్మడిపూడి నుండి చెన్నైకి వెళ్తున్న మెమోరైలు రైలు పట్టాలపై నడిచి వెళుతున్న త్యాగరాజన్ కాంట్రాక్టర్ శ్రీనివాసన్ ను డీ కొట్టడంతో రైల్వే ఇంజనీర్ త్యాగరాజన్ అక్కడికక్కడే మృతిచెందగా కాంట్రాక్టర్ శ్రీనివాసన్ కు తీవ్రగాయాలు అయ్యాయని మృతిచెందిన ఇంజినీయర్ త్యాగరాజన్ మృతదేహాన్ని పొన్నేరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా గాయపడ్డ శ్రీనివాసన్ ను ప్రథమ చికిత్స అనంతరం స్టాండ్లి ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది.

## వెటర్నరీ విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి : ఏఐఎస్ఎఫ్

- పశు వైద్య విద్యార్థులకు స్టైఫండ్ 7,000 నుంచి 25,000 వేలకు పెంచాలి
- వెటర్నరీ విద్యార్థుల స్టైఫండ్ మీద రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి లేకుంటే విద్యార్థుల పోరాటాల సెగ చవిచూడక తప్పదు : 19 రోజులుగా కొనసాగుతున్న రిలే దీక్షలు

**విశాలాంధ్ర - తిరుపతి:** శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, తిరుపతి విద్యార్థులకు ఇతర వైద్య కోర్సుల విద్యార్థులతో సమానంగా (బి.వి .ఎస్ సి, ఏ .హెచ్, ఎం .వి .ఎస్ సి, పి.హెచ్.డి) విద్యార్థులకు స్టేఫండ్ పెంచాలని స్థానిక తిరుపతి నగరంలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ అంబేద్కర్ విగ్రహం నందు వందలాది మంది వెటర్నరీ విద్యార్థులు వారికి ఇచ్చేటువంటి గౌరవ వేతనాన్ని పెంచాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్ వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థులు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి చెందిన తిరుపతి, గన్నవరం, ప్రొద్దుటూరు, గరివిడి, తిరుపతి డైరీ టెక్నాలజీ విద్యార్థులు ఈనెల మూడవ తేదీ నుండి తమకు ప్రభుత్వం ఇచ్చే స్టేఫండ్ పెంచాలని దాదాపు 19 రోజులు క్లాసులు బహిష్కరించి శాంతియుత ఆందోళన చేస్తున్నారని వారు మాట్లాడారు. 2013 నుండి వెటర్నరీ విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే స్టేఫండ్ కేవలం 7 వేలు, పీజీ విద్యార్థులకు నెలకు 9 వేలు , పి హెచ్ డి విద్యార్థులకు 10 వేలు ఇస్తున్నారు. మెడికల్ విద్యార్థులకు నెలకు 25 వేలకు పైగా చెల్లిస్తున్నారు, పశు వైద్య విద్యార్థులకు వైద్యరంగంలోని విద్యార్థులకు స్టేఫండ్లో అత్యధిక వ్యత్యాసం చూపడం సరికాదని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. పసి వైద్య విద్యార్థులు ఇంటర్నెట్ షిప్ ప్రోగ్రాం చేయవలసి ఉంటుందని స్టాటిక్ ఫేస్, రొటేషన్ పేజ్ లలో రాష్ట్రంలో వెటర్నరీ పాలీక్లినిక్ లకు వివిధ డైరీ ఫామ్ లకు, యానిమల్ డయాగ్నస్టిక్ ల్యాబ్ లకు, పశు శి శిక్షణ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుందని ఆ సమయంలో వారు తామే సొంతంగా ఆహారం వస్తే ఏర్పాట్ల చేసుకోవాల్సి ఉంటుంది . మరియు ప్రయాణ ఖర్చులు భరించాల్సి ఉంటుంది ఇదంతా అధిక వ్యాయా ప్రయాసలతో కూడుకున్నది కానీ ప్రభుత్వం ఇచ్చే స్టైఫండ్ 7 వేల రూపాయలు సరిపోవని విద్యార్థులు ఆందోళన చెందుతున్న వారి భవిష్యత్తును ఈ ప్రభుత్వం గాలికి వదిలేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సదరు సమస్యను గత ప్రభుత్వ హయాంలో కూడా 2022 మార్చి నుండి 26వ తేదీ వరకు విద్యార్థులు క్లాసులు బహిష్కరించి ఆనాటి ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు శ్రీ సిరి అప్పలరాజు విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని స్వయంగా గన్నవరం పశు వైద్య కళాశాలలకు వచ్చి, హామీ ఇచ్చారు. ఆహా మేని వారి ప్రభుత్వ హయాంలో అమలు చేయలేదు అని వారు మాట్లాడారు. ప్రస్తుతం పశు వైద్య విద్యార్థులు సమస్యలను తిరిగి కూటమి ప్రభుత్వం దృష్టికి తెస్తున్నారు దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత తక్కువ స్టేఫండ్ లేదు. 14 వేల నుండి 24 వేలు వివిధ రాష్ట్రాల్లో ఇస్తున్నారు. 2013లో విద్యార్థులు చెల్లించే ఫీజు రూ .10,900 రూపాయలు ఉంటే , 2025లో రూ. 47, 500 పెరిగింది. కానీ ప్రభుత్వం బి .వి .ఎస్ సి, విద్యార్థులకు స్టేఫండ్ ఇప్పటికీ 7000 మాత్రమే ఉంది .ప్రతి సంవత్సరం పెరుగుతున్న ఖర్చులు ప్రకారం 10 % శాతం అంటే నెలకు 700 పెరగాలి, అదేవిధంగా పెరుగుతున్న ఇన్ ఫ్లేషన్ 7% ప్రకారంగా చూసిన కనీసంగా నెలకు రూ.500 లుగా పెరగాలి. కానీ గత 13 సంవత్సరాలు స్టేఫండ్ పెంచకుండా ఉండటం ఏమాత్రం న్యాయబద్ధం కాదు అని హెచ్చరించారు. వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు సైతం విద్యార్థుల స్టేట్ అండ్ పెంచాలని కూటమి ప్రభుత్వానికి సిఫారసు చేశారు. కావున వెంటనే ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పశు వైద్య విద్యార్థులకు న్యాయమైన కోరికలను తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర నాయక్, యూనివర్సిటీ నాయకులు ఉదయ్ కిరణ్, మోహన్ వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 'భవిత'లో పిల్లల భవిష్యత్తు మారాలి

### -డీఈవో కేవీఎన్ కుమార్

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** భవిత కేంద్రాలకు వచ్చే ప్రత్యేక అవసరాలు గల పిల్లల భవిష్యత్తును ప్రగతి పథం దిశగా నడిపించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ అన్నారు. శ్రీకాళహస్తి ఆర్పీబీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లాస్థాయి ఐఈఆర్ టీ ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేవీఎన్ కుమార్ మాట్లాడుతూ... ప్రతి భవిత కేంద్రంలో పిల్లల నమోదును పెంచుకోవాలని సూచించారు. భవిత కేంద్రాలకు హాజరయ్యే పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. అభం శుభం తెలియని పిల్లల పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదని తెలిపారు. ప్రతి మండలంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరికీ భవిత కేంద్రాల ద్వారా అవసరమ్మైన సేవలు అందించాలన్నారు. వైకల్యం కలిగిన పిల్లలకు సదరం సర్టిఫికె ట్లు అందించేందుకు ఐఆర్టీలు తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఐఈఆర్టీ లందరూ అంకితభావంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈ కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, ఏఎంవో శివశంకరయ్య, ఏఏఎంవో మధు, ఎంఈవోలు భువనేశ్వరి, బాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో స్మశాన రగడ

**రౌడీలతో భయబ్రాంతులకు గురిచేసిన అధికార పక్షం**

**: స్మశానంలో దారిచ్చే ప్రసక్తే లేదని తేల్చిన గ్రామస్తులు**

**విశాలాంధ్ర - కార్వేటినగరం:** పచ్చని పల్లెల్లో రౌడీల ఎంట్రీతో భయ బ్రాంతులు మొదలైయ్యాయి. కార్వేటినగరం మండలం లక్ష్మీపురం స్మశాన రగడ చిలికి చిలికి గాలివానగా మారింది. పార్టీ రంగులు పులుముకోవడంతో ఆ గ్రామం ఏకతాటిపై నిలబడి స్మశానంలో వ్యవసాయ భూములకు శాస్వత రోడ్డు ఇచ్చే ప్రసక్తి లేదని భీష్మించు కున్నారు. తాత్కాలికంగా రాకపోకలు సాగించడానికి ఎలాంటి అభ్యం తరం లేదన్నారు. గత కొంతకాలంగా సాగుతున్న స్మశాన సమస్య ముదరడానికి అధికారపార్టీకి చెందిన ఓ నాయకుడు కారకుడు. వారం క్రితం చిత్తూరు నుంచి సుమారు 30 మందికిపైగా వాహ నాల్లో వచ్చి రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును పీకేసి గ్రామానికి వచ్చి మహిళలను భయ బ్రాంతులకు గురి చేయ డంతో రెచ్చిపోయిన గ్రామస్తులు శనివారం తహసీల్దార్ కార్యాల యాన్ని ముట్టడించారు. ఎమ్మెల్యేకి తెలుసో తెలియదో కానీ, ఎమ్మెల్యే పెరుచెప్పి ఎమ్మెల్యేకి అత్యంత సన్నిహితుడని అంటూ అక్కడ హల్చల్ చేస్తున్నాడని.. ఇది ఎమ్మెల్యే గుర్తించాలని, లేని పక్షంలో ఆయనకు గ్రామాల్లో చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. స్మశాన సమస్యలకు చిత్తూరు రౌడీ మూఖలకు ఏమి సంబంధమని, దళితులు ఆరోపించారు. రౌడీలతో దాడిచేసేందుకు యత్నంచిన వ్యక్తికి స్మశాన ంలో దారికల్పించడం కుదరదన్నారు. గ్రామ స్థాయి సమస్యలపై రాజకీయ రంగుపులుముతున్న వ్యక్తి అధికారులు ఎలా వత్తాసు పలుకుతారని అసహనం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయక పోతే జాతీయరహదారిపై నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్నా మని, అధికార పార్టీలో ఉన్న దనవంతులకు ఒక న్యాయం పేద దళితులకు ఒక న్యాయమా అని ఆరోపించారు. అనంతరం దళితుల స్మశానం పై అధికార పక్షం డేగ కన్నుపడకుండా గ్రామ స్తులకు న్యా యం చేయాలని తహసీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందించారు.

**ప్రభుత్వ భూమిలో ఎవ్వరైనా వెళ్ళొచ్చు:** లక్ష్మీపురం దళితవాడకు 284/2లో కుంట పోరంబోకు, ప్రభుత్వ భూమి ఉంది అందులో దళితవాడ స్మశానవాటికకు అనుమతులున్నాయి. అయితే స్మశాన వాటికకు పైన ఉన్న రైతులకు రాక పోకలు, పంట నూర్పడి సమయంలో వాహనాలు రావడానికి అనుమతులున్నాయి. అది మాకు సంబందించిన భూమి ఆనడానికి ఎవ్వరికీ అధికారం లేదని, అలాగే ప్రభుత్వ భూమిలో ట్రెన్సీ ఏర్పాటు చేయడం నేరమన్నారు. ఇప్పటికే రెవిన్యూ సిబ్బంది సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయడం జరిగిందని మండల తహసీల్దార్ నాగరాజు వివరణ ఇచ్చారు

## పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి

**విశాలాంధ్ర-చిల్లకూరు:** మండలపరిదిలోని తిక్కవరం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నతపాఠశాలలో పదవతరగతి చదువుతున్న 50 మంది విద్యార్థులకు గూడూరు డిఎస్ పి గీతాకుమారి చేతులమీదుగా పరీక్ష ప్యాడ్ లు , పేనాలను పీపుల్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ ఎడ్యుకేషన్ ట్రస్టు నిర్వాహకులు పోతుగుంట మల్లికార్జునరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునీల్ కుమార్, ఉపాధ్యాయులు, ట్రస్టు ప్రతినిధులు చిల్లకూరు అశోక్ బాబు, జేసుదాస్ , బెల్లంకొండ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మళ్లదిబ్బలో కబడ్డీ పోటీలు

**విశాలాంధ్ర-చిల్లకూరు:** అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం గుమ్మళ్ళదిబ్బ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 12 టీములలోని 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గుమ్మళ్ళ దిబ్బ పాఠశాల టీం అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి విజేతలుగా ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానం యంగ్ బుల్లెట్సు-ఏ సాదిం చింది. ఇరు టీం లలోని క్రీఢాకారులకు ట్రోఫీలను , పథకా లను ఆర్థిక విభాగం అధిపతి గుడివాడ శ్రీకాంత్ అందచేసారు. పర్యావరణం , భద్రతా విభాగం భాధ్యులు కౌశల్ సింగ్ మాట్లా డుతూ అదాని క్రిష్ణపట్నం పోర్టు సిఇవో జఖదీష్ పటేల్ సూచనలతో అన్ని కార్యక్రమాలు సిఎస్ ఆర్ నిధులతో చేస్తున్నామని తెలిపారు..

## మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబానికి ఆసరాగా నిలవాలి

**- పులివర్తి సుధా రెడ్డి**

**విశాలాంధ్ర - పాకాల :** ప్రతి కుటుంబంలోని మహిళ ఆర్థికంగా ఎదిగి తన కుటుంబానికి ఆసరాగా నిలవాలని చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పేర్కొన్నారు. శని వారం పాకాల మండలం లోని మొగరాల,రమణయ్యగారి పల్లి,తోట తిమ్మయ్యగారి పల్లి గ్రామ పంచాయతీల లోని మహిళలతో సుధా రెడ్డి ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు సబ్సిడీతో అందజేస్తున్న రుణాలను గురించి తెలియజేశారు. మహిళలు పొదుపు సంఘాలతో ఏ విధంగా ఆర్థికంగా ఎదగవచ్చునో చెప్పారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు.చంద్రగిరి ఎమ్మెల్యే సొంత మండలం పాకాల మండలంలో జరిగిన,జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు.యుద్ధ ప్రాతిపదికన పరిష్కారమయ్యే సమస్యలను ఎమ్మెల్యే పులివర్తి నాని,అధికారులు దృష్టికి తీసుకెళ్తానని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నాగరాజ నాయుడు, చంద్రగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సావిత్రి , మాజీ ఎంపీపీ చాముండేశ్వరి నాయకులు తలారి బాల శంకర్, లతీఫ్ ,ధనంజయ ,మురళి ,చిన్న నాయుడు,ఆనంద నాయుడు, ,స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## వీఆర్వోలు డబ్బులు అడుగుతున్నారు

**- చెరువుల్లోని మట్టిని తోడేస్తున్నా పట్టించుకోని రెవెన్యూ ఇరిగేషన్ శాఖలు: ఎంపీపీ**

**విశాలాంధ్ర - వి. కోట:** మండలంలో వివిధ పనులకోసం తహసీల్దార్ కార్యాలయానికొచ్చే వారిదగ్గర కొంత మంది వీఆర్వోలు పబ్లిక్ గా డబ్బులు అడుగుతున్నారని ఈ విషయమై న్యాయం చేయాలని పలువురు తనకు ఫోన్లు చేస్తున్నారని ఎంపీపీ యువరాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని యాలకల్లు, ముదరందొడ్డి, కుంబార్లపల్లి పంచాయతీ ల వీఆర్వోలు వివిధ పనుల కోసం ప్రజల నుండి డబ్బులు అడుగుతున్నారని సభ దృష్టికి తెచ్చారు. మరో పక్క చెరువుల్లో మట్టి ని పెద్ద పెద్ద యంత్రాలతో తవ్వి తరలించే స్తున్నారని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సాధారణంగా రైతులు తమ పొలాల్లో సారం తగ్గినపుడు రెవిన్యూ అధికారుల నుండి అలాగే ఇరిగేషన్ శాఖల నుండి అనుమతులు పొంది చెరువులు నుండి మట్టిని పొలాలకు తరలించుకోవడం ఉంటుంది కాని ఇటీవల లే ఔట్లకు బే షరతుగా అనుమతులు బే ఖాతరు చేస్తూ హిటాచీలతో తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు అధికారులు స్పందించడం లేదని అన్నారు. గత ప్రభుత్వం లో పేదలకు ఇళ్ల నిర్మాణాలకు ఇచ్చిన స్థలాల తాలూకా పట్టాలు లబ్దిదారులకు ఇవ్వాలని కుంబార్లపల్లి సర్పంచ్ సుభాష్ రెవెన్యూ, హౌసింగ్ శాఖలను కోరగా గత ప్రభుత్వం లో ఇళ్ల స్థలాలు పొందిన లబ్దిదారులు ఆధార్ రేషన్ కార్డులు అందించి ఆన్ లైన్ చేసుకోవాలని హౌసింగ్ ఏఈ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నర్సుల కొరత అధికంగా ఉందని సిబ్బంది ని నియమించేందుకు సహకరించాలని వైద్య సిబ్బంది సభ దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వానికి ముందు నుండి తమ పొలాల్లో చేసుకున్న పనులకు బిల్లులు రాలేదని పలువురు సర్పంచులు సభ దృష్టికి తెచ్చారు. ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ మామిడి పంటకు అధిక దిగుబడులు రావాలంటే పంట నాణ్యత కలిగి ఉండాలని కాయలు మచ్చ లేకుండా మంచి రంగు రావాలంటే కవర్లు తొడగాలన్నారు. ఒక కవర్ రెండు రూపాయలకు దొరుకుతుందని తెలుపుతూ రైతులకు హైక్టారుకు పదివేల కవర్లు చొప్పున ఒక రూపాయి కే సబ్సిడీ లో అందించనున్నట్లు తెలిపారు. బాలుర సంక్షేమ వసతి గృహంలో తాగునీటి బోరులో నీరు తగ్గి సమస్య ఏర్పడిందని వార్డెన్ సభ దృష్టికి తేగా వెంటనే బోర్ ను రీ డ్రిల్ చేయించాలని ఎంపీడీఓ కు ఎంపీపీ సుచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు లక్ష్మణ్ రెడ్డి, డా, ఏ. కె. తమీం ఖాన్, ఎంపీడీవో తో పాటు అన్ని శాఖల ఏఇ లు సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్‌కెఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ49వ వార్షికోత్సం

**విశాలాంధ్ర - కార్వేటినగరం** :కార్వేటినగరంలోని ఆర్కెఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 49 వ వార్షికోత్సవ శనివారం ప్రిన్సిపాల్ పి. స్వరూప అధ్యర్యంలో ఘనంగా జరిగింది. ప్రతి విద్యార్థి కళాశాలలో నిర్వహించిన పరీక్షల ప్రశ్నలను జాగ్రత్తగా చదువుకోవడం ద్వారా ఉత్తీర్ణత సాధించవచ్చుని తెలిపారు. ఉన్నత ఫలితాలు సాధించే విదంగా విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. అదే విధంగా డాక్టర్ కమలాకర రెడ్డి మాట్లాడుతూ విద్య తోనే అభివృద్ధి సాధ్యం అని తెలిపారు.జ్ఞానం ద్వారానే మానవునికి విలువ పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఉపన్యాసకులు రాజేష్ కుమార్,సుబ్బారావు,మాధవ నాయుడు, రాజేష్,ప్రకాష్ తదితరులు ప్రసంగి చ్చారు.ఆటల పోటీలలో గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరము సంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గోవింద స్వామి, కృష్ణకిషోర్,లక్ష్మి,రామకృష్ణ, రామమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్క్రాప్ వాహనాలను వేలం వేయండి

**విశాలాంధ్ర - బైరెడ్డిపల్లె :** బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వారు సీస్ చేసినటువంటి ద్విచక్ర వాహనాలు, కార్లు ,జీపులను వేలం వేసినట్లయితే సంబంధిత శాఖకు ఆర్థికంగానూ మరియు చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంటుందని మండల ప్రజలు, కుప్పం పలమనేరు జాతీయ రహదారిలో ప్రయాణించే ప్రయాణికులు తెలియజేస్తున్నారు. కావున ఇక్కడ స్క్రాప్ లో ఉన్నటువంటి వాహనాలను యాక్షన్ వేయవలసిందిగా మండల ప్రజలు తెలియజేస్తున్నారు.

## పాఠశాల బస్సులకు పర్మిట్ ఉండాలి

**- ఎస్సై విశ్వనాథ్ నాయుడు**

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :-** మండలంలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం బస్సులకు తప్పనిసరిగా పర్మిట్ ఉండాలని ఎస్సై విశ్వనాథ్ నాయుడు హెచ్చరించారు. మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద శనివారం ప్రైవేట్ పాఠశాల బస్సులను పరిశీలించారు, బస్సులకు సంబంధించిన అర్ .సి.బుక్ డ్రైవర్ల వద్ద లైసెన్సులు, ఎఫ్ సి,వివరాలను పరిశీలించారు, అనంతరం ఆయన డ్రైవర్లతో మాట్లాడుతూ పాఠశాల బస్సులు కచ్చితంగా కండిషన్ కలిగి ఉండాలాన్నారు, అధిక సంఖ్యలో విద్యార్థుల్ని ఎక్కించకూడదని హెచ్చరించారు, రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేస్తామన్నారు. పాఠశాల బస్సులు ప్రమాదాలకు గురైతే యాజమాన్యంలో బాధ్యతని తెలిపారు. ఇతని కిలో కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## నేడు కందూరు లో ఉచిత వైద్య శిబిరం..

**విశాలాంధ్ర - సోమల :** సోమల మండలం మేజర్ పంచాయతీ కందూరు గ్రామం లో ఫిబ్రవరి 23 వతేది ఆదివారం ఉదయం 10.30 గం. లకు శ్రీరాములు గుడి లో బెంగళూరు కు చెందిన వైదేహి వైద్య శాల లో పనిచేస్తున్న అనుభవం గల ప్రత్యేక వైద్యుల బృందం చే ఉచితం గా క్యాన్సర్, గుండె, ఎముకలు కు కిడ్నీ సంబందించిన వ్యాధులు చే బాధపడుచున్న రోగులకు చికిత్స లు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. వ్యాధి గ్రస్తులకు అవసరం మైన వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.ఆపరేషన్ కు ఎంపిక ఐన వారికి ఎన్ టి ఆర్ వైద్య సేవా ద్వారా ఉచితం గా నిర్వహిస్తారణి తెలిపారు. ఈ అవకాశం ను మండలం లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

**విశాలాంధ్ర - సోమల:** సోమల మండలం సోమల గ్రామం లో ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ భారత్ లో భాగంగా సోమల గ్రామ కార్యదర్శి జయ శంకర్ విధుల్లో పర్యటన చేస్తూ అక్కడ ఉన్న కుటుంబ మహిళ తో సమావేశ పరచి పరిసరాల పరిశు భ్రతపై అవగాహనా కల్పించారు. పొడి చెత్త, తడి చెత్త వేరు వేరు గా ఏర్పాటు చేసి పంచాయతీ కార్మికులకు అందజేయాలని కోరారు. ఈ విధంగా చేయడం తో అంటు రోగాలు ప్రభలకుండా అరికట్టవచ్చు అని తెలిపారు. ఈ విధంగా రెండు రోజులు ప్రతి గ్రామం లోని వీధుల లో పర్యటన చేస్తామని తెలిపారు

# శ్రీ కల్యాణ వెంకటేశ్వరునికి పట్టు వస్త్రాలు సమర్పించిన చెవిరెడ్డి

## మండు వేసవిలో పాదయాత్రగా వెళ్లి స్వామి దర్శనం

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :**"తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం నుంచి చంద్రగిరి మండలం శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక మహా పాదయాత్రకు అడుగడుగునా అపూర్వ ఆదరణ లభించింది. శనివారం ఉదయం 6 గంటలకు తుమ్మలగుంటలోని కల్యాణ వెంకన్న ఆలయం నుంచి బయలుదేరిన ఆధ్యాత్మిక మహా పాదయాత్ర పేరూరు, తాటి తోపు, చెర్లోపల్లి, పుదిపట్ల, గాంధీపురం, పెరుమాళ్లపల్లి, సి.మల్లవరం, కాలూరు క్రాస్ మీదుగా శ్రీనివాసమంగాపురంకు మధ్యాహ్నం 2గంటలకు చేరుకుంది.

గత పాతికేళ్లుగా శ్రీనివాసమంగాపురంలోకి శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో గరుడవాహన సేవకు చెవిరెడ్డి పాద యాత్రగా వచ్చి పట్టువస్త్రాలు సమర్పిస్తున్నారు. ఎప్పటిలాగానే స్వామి వారికి పట్టువస్త్రాలు, శేషమాలను పల్లెల్లో ఊరేగిస్తూ ప్రతి పల్లెలో గ్రామపెద్దలు చేత ఆ సారెను మోపిస్తూ భక్తితత్వాన్ని పెంచుతూ ముందుకు సాగారు. భక్తుల గోవింద నామస్మరణలు, భజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో ఆధ్యాత్మిక మహా పాదయాత్ర కన్నులపండువుగా సాగింది. చెవిరెడ్డితో పాటు భార్య చెవిరెడ్డి లక్ష్మీ, ఆయన కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు పాదయాత్రకు వచ్చిన వారందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ సరదాగా మాట్లాడుకుంటూ ముందుకు కదిలారు. పల్లెల్లో కనిపించిన మహిళలు, పెద్దలు, యువకులతో కరచాలనం చేస్తూ వారిచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరిస్తూ వారి యోగక్షేమాల గురించి ఆరా తీయడం స్థానికుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. మండు వేసవిని సైతం లెక్క చేయకుండా పల్లె ప్రజలు వారితో అడుగులు వేసి ఎక్కడకక్కడి ఊరు దాటించి పాదయాత్రలో పాలుపంచుకున్నారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు:** తుమ్మలగుంట నుంచి ప్రారంభమైన ఆధ్యాత్మిక పాదయాత్రలో కళాకారులు ప్రదర్శించిన కోలాటాలు, చెక్క భజనలు వివిధ రకాల భక్తిపాటలకు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిరంతరాయంగా ఆడుతూ పాడు తూ వెళ్లిన కళాకారులు అందరినీ చెవిరెడ్డి అభినందించారు. పాదయా త్రలోనడచివచ్చినవారందరికీ స్వామి దర్శనం దగ్గరుండి చేయించారు.

**ఆలయ అధికారులకు అప్పగింత:** తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకటే శ్వరస్వామి వారి నుంచి చెవిరెడ్డి తీసుకువచ్చిన పట్టువస్త్రాలను శ్రీనివా సమంగాపురంలోని టీటీడీ అధికారులు స్వీకరించారు. ఆలయ ధ్వజ స్తంభం వద్ద ఆయనకు స్వాగతం పలికిన అధికారులు స్వామి దర్శనం చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వచనం చేసి అక్షత లతో ఆశీర్వదించారు. అనంతరం పట్టువస్త్రాలను స్వీకరించి స్వామి వారికివినియోగించేవస్త్రాల దాతల రిజిస్టర్ లో నమోదు చేసుకున్నారు.

# బీసీ కార్పొరేషన్ రుణాల కొరకు అర్హుల ఎంపిక

**విశాలాంధ్ర-రేణిగుంట:** మండల పరిధిలో బీసీ కార్పొరేషన్ రుణాల కొరకు 534 మంది దరఖాస్తు చేయగా అందులో 350 మంది ఇంట ర్వ్యూకు హాజరైనట్లు ఏవో పిచ్చిరెడ్డి తెలిపారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల నుండి మండల పరిధిలోని కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా, సప్తగిరి బ్యాంక్ ఆయా మేనేజర్లు లబ్ధిదారుల నుండి దరఖాస్తులను మరియు ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించి ఇంటర్వ్యూ నిర్వహించారు.

# వల్లివేడు వి.ఎ.ఎపై చర్యలు చేపట్టండి

**విశాలాంధ్ర - పాకాల :** రైతుల పట్ల దురుసు గా ప్రవర్తిస్తున్న వల్లివేడు గ్రామ వ్యవసాయ సహాయకుడి పై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని రైతుల కోరుతున్నారు. వల్లివేడు రైతు సేవా కేంద్రంలో విఏఏగా పనిచేస్తున్న వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలు , ఎరువులు , వ్యవసాయ పనిముట్లు వంటి వివరాలను రైతులకు సక్రమంగా తెలియజేయడం లేదని అడిగితే నిర్లక్ష్యంగా దురుసుగా సమాధానం చెబుతు న్నాడని , కార్యాలయానికి సైతం సక్రమంగా రావడం లేదని ఆరోపించారు. రైతు విశిష్ట నంబరు నమోదు సక్రమంగా చేయడం లేదన్నారు . గతంలో అనేక పర్యాయాలు ఇతనిపై ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం రైతు సేవా కేంద్రా నికి తానే రాజులా వ్యవహరిస్తూ రైతులని తీవ్ర పదజాలంతో దూషిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సంబంధిత కార్యాలయానికి వెళ్లి రైతుల వ్యవహారంపై ప్రశ్నిం చిన మండల స్థాయి అధికారి తో సైతం ఇదే రీతిన వ్యవహరించాడన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఇతడి పై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# విద్యార్థులచే విద్యా వైభవం ప్రదర్శన

**విశాలాంధ్ర-రేణిగుంట:** రెయిన్ బో ఈ స్మార్ట్ స్కూల్ నందు ప్రీ ప్రైమరీ విద్యార్థులచే విద్యా వైభవం ప్రదర్శన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది .ఈ ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు తాము తరగతి గదిలో నేర్చుకున్న వివిధ అంశాలను నృత్యాల ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం చిన్నారుల సామర్థ్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. పిల్లలు తాము వివరించే అంశాలను ఆత్మ విశ్వాసం తో మరియు ఆనందం తో వివరించడం ద్వారా ప్రతి ఒక్కరిని ముగ్ధులను చేసింది . ఆకర్షణీయమైన గేమ్స్ నుంచి మనోజ్ఞ మైన కథల వరకు విద్య వైభవం యొక్క ప్రతి క్షణం ఉత్సాహ భరితం గా నడిచింది.సహకరించిన తల్లిదండ్రులకు మరియు ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు రెయిన్బో సంస్థ అధినేత ఖాన్ అభినందనలు తెలియజేశారు.

# నేడే మ్యాజిక్ దినోత్సవం – మాయకు మరో రూపం ఇంద్రజాలం

## మూఢనమ్మకాలు నుండి మ్యాజిక్ ద్వారా ప్రజల్ని చైతన్య పరుస్తున్న ఎమ్మెస్ రెడ్డి

**విశాలాంధ్ర - తిరుపతి:** పిసి సర్కార్ సీనియర్ జన్మదిన సందర్భంగా ఆరోజును మెజీషియన్లు అందరూ కలిసి ప్రపంచ మ్యాజిక్ దినోత్సవం గా ప్రకటించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ముసురుకున్న మూఢనమ్మ కాలను భరతం పట్టే విధంగా మారుమూల గ్రామాల్లో సైతం మెజీషియన్స్ ప్రదర్శనలివ్వడం ఆధునిక విజ్ఞాన ప్రపంచ ప్రారంభానికి శుభసూచకమని ప్రజలు చర్చించుకుంటున్నారు. కేవలం పట్టణాలకు మహానగరాలకు పరిమితమైన ఇంద్రజాల ప్రదర్శనలు ప్రస్తుతం గ్రామాల్లో సైతం ప్రదర్శనలివ్వడంతో సత్ఫలితాలను ఇస్తుంది.. ఏవో నాలుగు మాటలు ఉచ్చరించి చేతిలో విబూధిని తెప్పించి దైవసంభూతులుగా తమకు తామే ప్రకటించుకొని అమాయక ప్రజలను మోసం చేస్తున్న దొంగస్వాములను ఇంద్రజాలికుల ప్రదర్శనలు విరుగుడు మంత్రాలువుతున్నాయి. దొంగస్వా ములు ప్రదర్శించే మంత్రాలన్నీ కేవలం జిమ్మిక్కులు, ట్రిక్కులు మాత్రమేనని విప్పి చెప్పే వీరి మాటలను –తిరుపతి జిల్లా సూళ్లూరుపేటకు చెందిన మెజీషియన్ ఎంఎస్. రెడ్డి తమ మ్యాజిక్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అర్థమయ్యేటట్లు చేస్తున్నారు. మాయలు మంత్రాలు లేవని కేవలం ట్రిక్కులు మాత్రమేనని ఆయన చెబుతున్నారు. అరచేతిలో అద్భుతాలు చూపించి అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నారు. మూఢ నమ్మకాలను పారద్రోలి ఉత్తమ మెజీషియన్గా పేరు సంపాదించుకున్నారు. ఇంద్రజాల మాయలోడని పిలువబడే సూళ్లూరుపేటకు చెందిన ఎమ్మెస్ రెడ్డి ఇంద్రజాల తపనతోనే జీవిస్తున్నాడు. గాలినుంచి విబూధి సృష్టించడం, కొబ్బరికాయ నుంచి నీరుకు బదులు నెయ్యి తెప్పించడం, మూడు అడుగుల బారు కత్తిని కడుపులో గుచ్చుకోవడం, కాళీ చేతి గుడ్డల నుండి పావురాని సృష్టించడం తల మీద మంట పెట్టి టీ కాయడం, ఖాళీ పేపర్నుంచి కూల్డింగ్ బాటిల్ 'బయటకు తీయడం, చిత్రవిచిత్రాలతోపాటు ప్రజల్లో నెలకొని ఉన్న ఇటువంటి మూఢ నమ్మకాలను తన మ్యాజిక్ ద్వారా చైతన్యవంతులు చేస్తున్నారు సూళ్లూరుపేటలోనే కాకుండా రాష్ట్రంలో 1000 కు పైగా ప్రదర్శనలు ఇచ్చి అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, కొణిజేటి రోశయ్య, నారాచంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి,ప్రముఖులు డాక్టర్ సి. నారాయణరెడ్డి, డాక్టర్ సమరం, వద్దే శోభనాదీశ్వరరావు, సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత అక్కినేని నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, ప్రముఖ సంగీత విద్వాంసులు మంగళం పల్లి బాలమురళీకృష్ణలతోపాటు పలు ఇతర దేశస్తుల ప్రశంసలు అందుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకి ప్రతి ఏడాది ఇచ్చే ఉగాది పురస్కారమును రెండుసార్లు అందుకున్న ఏకైక మెజీషియన్ ఎమ్మెస్ రెడ్డి, ఇటు ఆంధ్ర ప్రదేశ్ లోనే కాకుండా అటు తమిళనాడు, తెలంగాణ రాష్ట్రంలో కూడా అవార్డులు, అనేక సన్మాన సత్కారాలు పొంది ఉన్నారు.. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తిలో జన్మించి, 30 సంవత్సరాలుగా సూళ్లూరుపేట లో నివాసం ఉంటున్నాడు. ఎం.ఎస్. రెడ్డి 25 సంవత్సరాలుగా మ్యాజిక్ ప్రదర్శనలు ఇస్తున్నాడు. డాక్టర్ బి.వి. పట్టాభిరామ్ ఏకలవ్య శిష్యుడిగా మ్యాజిక్ ట్రిక్కులు నేర్చుకున్నప్పటికీ ఇందులో మరింత పరిణితి చెందడానికి ఇక్కడ షార్ కాలనీలో నివాసముంటున్న మరో మెజీషియన్ సిఎం వేలు, రమణయ్య, వద్ద కొంతకాలం శిష్యరికం చేసి ఎన్నో మెళుకువలు నేర్చుకున్నాడు. తనకి మొట్టమొదటిసారిగా మేజిక్ సామాన్లను రమణయ్య తయారు చేసి ఇచ్చేవారు ఉన్నారు. తిరుపతి ఫైన్ ఆర్ట్స్ అకాడమికి చెందిన విజయకుమార్ వద్ద ఇంద్రజాలానికి మరింత అర్థం తెలుసుకొని ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా అనేక రాష్ట్రాలలో తన ప్రదర్శన ప్రదర్శించి అందరి దగ్గర ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ మెజీషియన్లు చొక్కాపి వెంకట రమణ, బి.ఎన్.ఎస్ కుమార్, మెజీషియన్ బోస్, ప్రదీప్ రంగరాజ్, ఆలీ, ఫైర్ మెజీషియన్ రఘుబాబు, స్టిక్ మనోహర్, క్రాంతికర్, మరి రమేష్, వారు చేసే మ్యాజిక్ లో తను మెలకువలు నేర్చుకునే వారన్నారు. ప్రముఖ ఇంద్రజాలకులు డాక్టర్ బి వి పట్టాభి రామ్ పిసిసర్కార్ జూనియర్, జాదూగర్ ఆనంద్, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, అక్కినేని నాగేశ్వరరావు, మెగాస్టార్ చిరంజీవి, సినీ నటులు భాను చందర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రముఖ రచయిత సి. నారాయణరెడ్డి మాజీ తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు రమణాచారి చేతుల మీదుగా అవార్డులు, రివార్డులు, సన్మానాలు, సత్కారాలు పొంది ఉన్నాడు. ఢిల్లీ తెలుగు అకాడమీ చే నేషనల్ అవార్డు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఉగాది పురస్కారం, మద్రాస్ తెలుగు అకాడమీ చే సమైక్య భారతి గౌరవ సత్కార్ అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉగాది పురస్కారం, హైదరాబాద్ వారుచే వెన్నెల పురస్కారం, రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ వారిచే క్రియేటివ్ మెజీషియన్ అవార్డు, మ్యాజిక్ తో పాటు రోట్రాక్ట్ క్లబ్బు సభ్యునిగా ఎంతోమంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందించిన ఘనత మన ఎమ్మెస్ రెడ్డి ది. రాష్ట్ర ప్రభుత్వం సూళ్లూరుపేటలో ప్రతిష్టాత్మకంగా నిర్వ హించే పక్షుల పండుగ, శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలు లో అక్కడికి విచ్చేసి సినీ తారలు, సాంస్కృతిక కార్యక్రమాలను ముందుండి నడిపించే విషయంలో ప్రముఖ పాత్ర వహించేవాడు. మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదగా రక్తదాన అవగాహన పుస్తకాన్ని ప్రారంభించారు. రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తన మ్యాజిక్ ద్వారా ప్రదర్శించే వారన్నారు. మూఢనమ్మకాలను పారద్రోరాలి అని ఆసక్తి ఎవరికన్నా ఉంటే వారికి తప్పకుండా తన మ్యాజిక్ ప్రదర్శన ద్వారా ప్రజలు మూఢనమ్మకాల బారిన పడకుండా మ్యాజిక్ ట్రిక్స్ నేర్పిస్తాను అన్నారు. తాను ఒక గొప్ప మెజీషియన్ గా పేరు సంపాదించుకున్నాను అంటే దానికి కారణం తన గురువు డాక్టర్ బి. వి. పట్టాభిరామ్ ప్రోత్సాహమే అన్నారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఆడిటోరియంనందు తన గురువుగారు డాక్టర్ బి వి పట్టాభిరామ్ గారితో కలసి ప్రదర్శించిన మ్యాజిక్ ఎంతోమంది సినీ తారలు వీక్షించడం వారి చేతుల మీదుగా సత్కారం పొందడం జీవితంలో మరిచిపోలేని ఘట్టమన్నారు. తనకు ఇన్ని అవార్డు,రివార్డు రావడానికి కారణం కేవలం మీడియా ప్రతినిధుల వల్లనే తాను ప్రదర్శించిన ప్రదర్శన గురించి మీడియాలో ప్రచురించడం వల్లనే తనకి మంచి మెజీషియన్ గా పేరు ప్రఖ్యాతులు వచ్చాయి అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**విశాలాంధ్ర -చిత్తూరు :** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా దర్బార్ లో ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలు సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. నీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధిలైట్లు వంటి సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. రోడ్లు, మౌలిక సదుపాయాల వినతలనుకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి అంచనాలు రూపొందించి సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పరిధిలోని సమస్యలను నగరపాలక అధికారులు, రెవెన్యూ సమస్యలను తాహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి అర్జీ పైన క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే వారికి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి వేగంగా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆర్థికపరం కానివాటిని వేగంగా పూర్తిచేయాలని, ఆర్థికపరమైన వాటిపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంపీడీవో కె.శ్రీనివాసులు, శివరాజ్, తహశీల్దార్లు లోకేశ్వరి, జయంతి, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రీసర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

**విశాలాంధ్ర - కార్వేటినగరం:** రెవిన్యూ అధికారులు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ నాగరాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని కత్తెరపల్లిలో నిర్వహించి రీ సర్వేను సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం రీస్వే నిర్వహిస్తోందని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రీ సర్వేలో ఎలాంటి లొసుగులు ఉన్న తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. రెవిన్యూ సిబ్బంది సర్వే నిర్వాహకంలో ఎలాంటి పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా తమ విధుల ను నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ డీటీ స్వరూ పరాణి,మండలసర్వేయర్ బాబు, విలేజీ సర్వేయర్లు పలువురు పాల్గొన్నారు.

## విశిష్టగుర్తింపు సంఖ్య తో రైతులకు ప్రయోజనం

**విశాలాంధ్ర-కోట:** ప్రతి ఒక రైతుతమ పొలానికి సంబంధించి విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకుంటే ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని మండల వ్యవసాయ అధికారి నిరంజన్ కుమార్ పేర్కొన్నారు. మండలపరిధిలోని చిట్టేడు,కేశవరం గ్రామాలలోని రైతుసేవా కేంద్రాలలో శనివారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశిష్టగుర్తింపుసంఖ్య నమోదు చేసుకోవటం ద్వారా పంటల భీమా,పీఎం కిసాన్ యోజన, పంట నష్టపరిహారం,అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీ తదితర ప్రయోజనాలు పొందవ చ్చునితెలిపారు. ఈకార్యక్రమంలోవి.ఏ.ఏ.లు,వీఆర్వోలు,రైతులుపాల్గొన్నారు.

## సముదాయం గ్రామాన్ని ఆదర్శ పంచాయతీగా తీర్చి దిద్దడమే తమ లక్ష్యం

### - సర్పంచ్ సుబ్రహ్మణ్య రెడ్డి

**విశాలాంధ్ర - పుత్తూరు:** నారాయణవనం :సముదాయం గ్రామపంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ సుబ్రహ్మణ్య రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవికుమార్‌లు పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ పనులు చేపట్టారు.

## శ్రీశైల మల్లన్నకు శ్రీవారి తరపున పట్టు వస్త్రాలు

**విశాలాంధ్ర - తిరుపతి:** శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి తరపున టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు శనివారం సాయంత్రం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా టిటిడి ఈవో మాట్లాడుతూ, శ్రీశైలంలో జరిగే శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. శ్రీశైలంతోపాటు వేములవాడ, శ్రీకాళహస్తి, సురుటుపల్లి, యాగంటి, మహానంది తదితర శైవాలయాలకు టిటిడి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. 1996 నుండి టిటిడి తరుపున శ్రీ మల్లికార్జున స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్నట్లు మాట్లాడారు. ఫిబ్రవరి 19న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు మార్చి 1వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఆలయం వద్దకు చేరుకున్న ఈవో శ్రీ జె శ్యామల రావు కు శ్రీశైలం ఆలయ ఈవో శ్రీ ఎం.శ్రీనివాస రావు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ అధికారులు వీరికి తీర్థ, ప్రసాదాలు అందించారు.

## ఇంటింటా చెత్త సేకరణ పై ప్రత్యేక డ్రైవ్

### నేడు రేపు అధికారులు పంచాయతీలోనే చెత్త సేకరణ

**విశాలాంధ్ర - పుత్తూరు:** నారాయణ వనం మండల కొండల చెరువు గ్రామపంచాయతీ పరిధిలో నేడు రేపు అధికారులంతా పంచాయతీలోనే ఇంటింటి చెత్త సేకరణపై ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని రెండు రోజులు పాటు నిర్వహించినట్టు ఈ ఓ పి ఆర్ డి వేణయ్య కొండలచెరువు గ్రామ పంచాయతీ కార్యదర్శి మునివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఉచిత శిక్షణ!

**విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్:** తిరుపతి జిల్లాలోని, మహిళా ప్రాంగణం, తిరుపతి నందు సంకల్ప్ పథకంలో బాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, డిఆర్డిఏ, మెప్మా సహకారంతో ఈనెల 24వ తేదీ నుంచి మూడు రోజులు పాటు వ్యవస్థాపకత అభివృద్ధి కార్యక్రమం పై ఉచిత శిక్షణ నిర్వహించనున్నారని జిల్లా నైపుణ్యభివృద్ధి సంస్థ అధికారి ఆర్. లోకనాథం తెలిపారు. సంకల్ప్ పథకంలో బాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా జరిపే ఈ శిక్షణకు ఆసక్తి ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాలు, ఔత్సాహిక పారిశ్రామికవేతగా ఎదగడానికి కావలసినటువంటి మెలకువలు, వ్యాపారం చేసుకొనుటకు కావలసినటువంటి విధి విధానాలు అనే అంశంపై శిక్షణ, వ్యాపార అభివృద్ధిలో మార్కెటింగ్, కొనుగోలు, స్టాక్ నియంత్రణ, ఖాతా పుస్తకాలు నిర్వహణ, వ్యాపార ప్రణాళిక, ఉత్పాదక అంశాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనుటకు కావలసిన అర్హతలు కనీస వయస్సు 18 నుండి 45 సంవత్సరాల వయసు ఉండాలన్నారు. విద్యార్హత 8 తరగతి పాస్/ ఫెయిల్ ఆ పైన చదివినవారు. యువతి, యువకులు ఏదైనా వ్యాపారం ప్రారంభించాలానే, ఆసక్తి, ఆలోచన కలిగిన వారు అర్హులు అని చెప్పారు. ఇతర వివరాలకు 9966601867 ఫోన్ నెంబర్ సునేష్, ఏపి యస్యస్డిసి తిరుపతి సంప్రదించాలని తెలిపారు.

## చెత్త సేకరణ పై పంచాయతీలలో అవగాహన

**విశాలాంధ్ర - తడ:** తడ మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో చెత్త సేకరణ పై అవగాహన కార్యక్రమాన్ని ఎంపీడీవో విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. తడ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో తడి చెత్త పొడి చెత్త సేకరణ అవగాహన కల్పించే విధంగా గ్రామ వీధుల్లోనున్న చెత్తను తొలగించారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఇంటింటికి వెల్లి తడి చెత్తను సేకరించి చెత్త సంపద కేంద్రాలకు తరలించి వెర్మి కంపోస్ట్ తడి చెత్తను వేరుచేసి విక్రయించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో విజయ్ కుమార్ తెలిపారు. పంచాయతీల్లో నివసించే గ్రామ ప్రజలు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని పొడి చెత్త తడి చెత్త ను విడివిడిగా గ్రామపంచాయతీ ప్రజలు పంచాయితీ సిబ్బందికి అందజేయాలని ఆయన కోరారు

## కల్యాణ వెంకన్న భక్తులకు సర్పంచ్ అన్నదానం

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :** తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం పంచాయతీ సర్పంచ్ మొక్కల భారతి, తిమ్మారెడ్డిలు శనివారం భక్తులకు అన్నదానం చేశారు. తుమ్మలగుంట నుంచి చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిర్వహించిన ఆధ్యాత్మిక మహా పాదయాత్రలో వచ్చిన భక్తులు అందరికీ సి.మల్లవరం వద్ద అన్నదానం చేశారు.చెవిరెడ్డి చేతులు మీదుగా అన్నం పంపిణీ చేయించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పనితీరు మెరుగుపడాలి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**విశాలాంధ్ర-చిత్తూరు:** జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అభివృద్ధిలో భాగంగా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో 2025వ సంవత్సరంను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ తొలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి, వ్యవసాయ, పశు సంవర్ధక, సంబంధిత సభ్యులతో జిల్లా సహకార అధికారి కన్వీనర్ సెక్రెటరీగా తొలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అభివృద్ధిలో భాగంగా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళదామని ఇందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు. జిల్లా లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పని తీరు మరింత మెరుగుపడాలని తద్వారా అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు మరింత మేలు జరిగేలా పనిచేయాలన్నారు. పారదర్శకంగా అర్హులైన వారికి ఋణాల మంజూరు రికవరీ పై దృష్టి పెట్టాలని ఆదేశించారు. జిల్లా లో సహకార సంస్థ మేనేజర్లు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలని, రైతులకు రుణాల మంజూరులో గల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలన్నారు. వ్యవసాయ భూమికి సంబంధించి రికార్డులు సరిగా లేని పక్షంలో ఋణాలు మంజూరు కావడం లేదని, మండల స్థాయిలో విఆర్ఓ, వీఏఓలు సమన్వయంతో సమస్యకు పరిష్కారం దొరుకుతుందని, అవసరం అయితే జిల్లా స్థాయిలో తహశీల్దార్లతో సమీక్షించి చర్యలు తీసుకుంటామన్నారు. సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న పరిస్థితులలో సైతం ఋణాలు మంజూరులో జాప్యం జరుగుతుందని, బ్యాంక్ వారితో స్వయంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. పశువుల పంపకంను ప్రోత్సహించడంలో భాగంగా పాడి రైతులకు బ్యాంక్ ఋణాలు పొంది పశువులు కొనుగోలు చేసేలా పశు సంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఋణాల మంజూరు పై అవగాహన పెంచేలా విఆర్ఓలు, వీఏఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి శిక్షణ ఇవ్వాలన్నారు.రుణాల మంజూరు మరియు రికవరీ లకు సంబంధించి రికార్డుల స్వచ్ఛీకరణ పై సహకార సంస్థ ఇన్స్పెక్టర్లు స్వయంగా దృష్టి పెట్టి పరిశీలించాలన్నారు. ఎస్.సి, ఎస్.టి రైతులకు సంబంధించి ఋణాల మంజూరుకు సంబంధించి నివేదికను సమర్పించాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పని తీరు మరింత మెరుగుపడాలన్నారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి ఉన్న కోఆపరేటివ్ సొసైటీ సభ్యులకు రుణాల మంజూరు విధి విధానాలపై అవగాహన కల్పించడం తోపాటు వీరి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రైతులకు వ్యవసాయ, పాడి ఆవుల ఋణాలకు సంబంధించి విలేజ్ అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్ అసిస్టెంట్ లు,పంచాయత్ సెక్రెటరీ లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రాథమిక పరపతి సంఘాల పనితీరు వాటి విధి విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని, విద్యార్థులు కూడా సొసైటీలుగా ఏర్పడేలా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో భాగంగా అంతర్జాతీయ సహకార సంవత్సరంగా 2025న ప్రకటించిన నేపథ్యంలో అందుకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్, జెసి సంబంధిత అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి నాగవర్ధన, డిసిసిబి సీఈఓ శంకర్ బాబు డిపిఓ సుధాకర్ రావు డి ఈ ఓ వరలక్ష్మి వ్యవసాయ పశుసంవర్ధక శాఖల అధికారులు మురళీకృష్ణ డాక్టర్ ప్రభాకర్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బండారుపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర.. ఇంటింటికి డస్ట్‌బిన్‌ల పంపిణీ

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** ఏర్పేడు మండలం, బండారుపల్లి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అధికారులతో కలిసి టిడిపి నాయకులు చేపట్టారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం పరిశుభ్రంగా ఉండాలని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి చివరి శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తడి చెత్త పొడి చెత్త సేకరణలో భాగంగా డస్ట్ బిన్‌ల కార్యక్రమాన్ని పంచాయతీ స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి డస్ట్ బిన్‌లను అందజేశారు. అనంతరం గురవారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలన్నారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామని, తద్వారా గ్రామాలు బాగుంటాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాలను స్వచ్ఛంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇంటింటికి డస్ట్‌బిన్‌ల పంపిణి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి, పార్టీ నాయకులు నాదముని శెట్టి, రవిచంద్ర, శివ, సుబ్బయ్య, బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి కిరణ్, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## మార్చి 8 నుండి తుడా టవర్స్‌కి వేలం

**నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు చేస్తున్నాం**

**తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య**

**విశాలాంధ్ర-తిరుపతి:** తిరుపతి నగరంలో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తుడా టవర్స్ కి మార్చి 8 వ తేదీ నుండి వేలం నిర్వహిస్తున్నామని ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య తెలిపారు. తుడా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ తిరుపతి నగరంలోని రాయలచెరువు రోడ్డులో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ తుడా టవర్స్ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా 3.6 ఎకరాల స్థలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నామని అన్నారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు 13 అంతస్థులలో తుడా టవర్స్ నిర్మాణం జరుగుతోందని అన్నారు. గ్రౌండ్, ఒకటవ అంతస్థుల్లో 27 దుకాణాలతో వాణిజ్య సముదాయాలు, రెండు, మూడు, నాలుగు అంతస్థులలో ఆఫీస్ ల వినియోగానికి, మిగిలిన అంతస్థుల్లో నివాస యోగ్యంగా 2,3,4 బెడ్ రూమ్ ఫ్లాట్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. నివసించేందుకు 230 ఫ్లాట్లు ఉంటాయని, అందులో 46 డబుల్ బెడ్ రూమ్స్, 152 త్రిబుల్ బెడ్ రూమ్స్, 32 నాలుగు బెడ్ రూమ్స్ ఫ్లాట్స్ ఉంటాయని అన్నారు. విశాలమైన పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వాణిజ్య సముదాయాలు, ఫ్లాట్స్ కు వేర్వేరుగా లిఫ్ట్ లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 2026 మార్చి లోపు అన్ని పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని అన్నారు. మార్చి 8 వ తేదీ నుండి అన్ని అంతస్తుల విక్రయానికి వేలం నిర్వహించనున్నామని అన్నారు. విస్తృతంగా ప్రచారం చేసేందుకు నూతనంగా బ్రోచర్ తయారు చేయించామని, దీన్ని మంత్రి నారాయణ సమక్షంలో ఆవిష్కరించామని అన్నారు. ఔత్సాహికుల కొరకు తుడా టవర్స్ నందు మోడల్ ఫ్లాట్, గ్యాలరీ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రైవేట్ నిర్మాణాలకు దీటుగా నాణ్యమైన మెటీరియల్ వినియోగించామని తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు తుడా వెబ్సైట్ నందు, కార్యాలయంలోని రిసెప్షన్ సెంటర్ నందు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మార్చి 8వ తేదీ 2, 3 అంతస్తులకు, 9వ తేదీ 4, 5, అంతస్తులకు, 10వ తేదీ 6, 7 అంతస్తులకు, 11 వ తేదీ 8,9 అంతస్తులకు, 12 వ తేదీ 10, 11 అంతస్తులకు ఉదయం 10 నుండి 1 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంటల వరకు వేలం నిర్వహిస్తామని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో కార్యదర్శి వెంకటనారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్రయ్య తదితరులు ఉన్నారు.

## ప్రతిభకు వైకల్యం అడ్డు కాదు

**దివ్యాంగ క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్**

**విశాలాంధ్ర -చిత్తూరు:** ప్రతిభ కు వైకల్యం అడ్డు కాదని, పట్టుదల, కృషి ఉంటే ఏ రంగంలోనైనా రాణించ వచ్చునని దివ్యాంగ క్రీడాకారులు నిరూపించారంటూ వారిని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందించారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరం నందు 2025 ఫిబ్రవరి 2 నుండి ఆరో తేదీ వరకు గుంటూరు మంగళగిరి లో జరిగిన పారా స్పోర్ట్స్ స్టేట్ లెవెల్ అసోసియేషన్ (విభిన్న ప్రతిభావంతులు) వారు నిర్వహించిన పోటీలలో బహుమతులు సాధించిన దివ్యాంగ క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, మెమెంటోలు అందు కున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగ క్రీడాకారులు ఎంతో పట్టుదల,కృషి తో ప్రతిభ ను కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలలో గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్ సాధించడం అభినందనీయమని జాతీయస్థాయి పోటీలలో కూడా ఇలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచి రాణించాలని సూచించారు.దివ్యాంగ క్రీడాకారుల అభ్యర్థన మేరకు రూ.25 వేల విలువ చేసే స్పోర్ట్స్ మెటీరియల్ ను వీల్ చైర్ ను కూడా అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి బాలాజీ, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ బాబు, కోకో అసోసియేషన్ ప్రెసిడెంట్ శరత్ సంబంధిత అధికారులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలపై పుస్తకాన్ని ఆవిష్కరించిన టిటిడి జేఈవో

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ కపిలేశ్వర స్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో డా. ఆకెళ్ల విభీషణ శర్మ రచించిన శ్రీ కపిలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అనే పుస్తకాన్ని శనివారం టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం ఆవిష్కరించారు. టిటిడి పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో బ్రహ్మోత్సవాలలోని వాహన సేవల విశిష్టతను వివరించారు. వాహన సేవలతోపాటు ఆలయంలో జరిగే వివిధ బ్రహ్మోత్సవ విశేష పూజలను అందులో పొందుపరిచారు.ఈ కార్యక్రమంలో సీఈఓ సత్యనారాయణ, డిపిపి కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర

**విశాలాంధ్ర-తిరుపతి:** తిరుమల శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర శనివారం వైభవంగా జరిగింది. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం నుండి శోభాయాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి గరుడ సేవను పురస్కరించుకుని ఈ హారాన్ని స్వామివారికి అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సి హెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఈవో సి హెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ టీటీడీ స్థానిక ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు జరుగుతున్న క్రమంలో తిరుమల శ్రీవారి ఆలయం నుంచి గరుడసేవ నాడు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన లక్ష్మీకాసుల హారాన్ని అలంకరించేందుకు ఊరేగింపుగా తీసుకెళుతున్నట్లు తెలిపారు. శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వాహన సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ సందర్భంగా టిటిడి నుండి మూడు లక్ష్మీ హారాలను స్వామి వారికి అందించినట్లు తెలిపారు. ముందుగా శ్రీవారి లక్ష్మీకాసుల హారం తిరుమల ఆలయ పేష్కార్ రామకృష్ణ తిరుమల శ్రీవారి ఆలయం నుంచి తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనానికి తీసుకొచ్చారు. ఈ లక్ష్మీహారం శోభాయాత్ర తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం నుండి ప్రారంభమై శ్రీ కోదండరామాలయం, రామచంద్ర పుష్కరిణి, మహతి ఆడిటోరియం మీదుగా శ్రీనివాసమంగాపురానికి చేరుకుంది. భజనలు, కోలాటాలతో కోలాహలంగా యాత్రసాగింది. భక్తులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శ్రీనివాస మంగాపురంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యుడు జి.భానుప్రకాష్ రెడ్డి, సివిఎస్వో మణికంఠ చందోలు, డిఎల్వో వరప్రసాద్ రావు, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, విజివో సదాలక్ష్మి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రూ.3,996 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపిన జిల్లా జెడ్పి స్థాయి సంఘం

**- అధికారుల గైర్హాజరపై సభ్యులు మండిపాటు**

**విశాలాంధ్ర- చిత్తూరు:** ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో జిల్లా ప్రజా పరిషత్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3996 కోట్లు బడ్జెట్ ప్రతిపాదనలకు జిల్లా జెడ్పి స్థాయి సంఘం ఆమోదం తెలిపింది.జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ రమ్యల అధ్యక్షతన శనివారం జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 3999 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్ కు సభ్యులు ఆమోదముద్ర వేశారు. ఈ సందర్భంగా పరువులు జడ్పిటిసిలు మండల పరిధిలో సంబంధిత అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక మండలాల్లో ప్రభుత్వ పరంగా జరిగే కార్యక్రమాలకు సంబంధించి ఎలాంటి సమాచారము జడ్పిటిసి లకు ఇవ్వడం లేదన్నారు. మండల స్థాయి అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కనీసం జిల్లా స్థాయి అధికారులు మండలాలకు వచ్చిన సందర్భంగా తమకు సమాచారం ఇవ్వకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. తాము కూడా ప్రజల చేత ఎన్నుకోబడ్డామని ఈ విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. ఈ స్థాయి సంఘ సమావేశాలకు పలువురు జిల్లాస్థాయి అధికా రులు హాజరు కాకపోవడం పట్ల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు జోక్యం చేసుకొని ఈ సమావేశాలకు హాజరు కానీ జిల్లాస్థాయి అధికారులకు సోకా జ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా తిరుపతి అన్నమయ్య జిల్లాలకు సంబంధించి పలువురు అధికారులు హాజరు కాకపోవడం పట్ల సభ్యులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కుప్పం ప్రాంతంలో ఉపాధ్యాయులు సక్రమంగా పాఠశాలలకు హాజరు కావడంలేదని ఈ విషయాన్ని పలుమార్లు విద్యాశాఖ అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని పలువురు జడ్పీటీసీలు ఆరోపించారు. ఈ సమావేశం లో జెడ్ పి సి ఈ ఓ రవి కుమార్ నాయుడు, డిప్యూటీ సి ఈ ఓ జుబేదా బేగం, పలువురు జిల్లా స్థాయి అధికారులు, జడ్పిటిసిలు పాల్గొన్నారు.

## సర్వభూపాల వాహనంపై శ్రీ పార్థ సారధిస్వామి అలంకారంలో సిరులతల్లి

**విశాలాంధ్ర - తిరుపతి:** తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 9 గంటలకు సర్వభూపాల వాహనంపై శ్రీ పార్థసారధి స్వామి అలం కారంలో అమ్మవారు భక్తులను అనుగ్రహించారు. శ్రీవారి హృదయపీఠంపై నిలిచి లోకాన్ని కటాక్షిస్తున్న అలమేలుమంగ. సర్వభూపాలురు వాహనస్థానీయులై అమ్మవారిని సేవించి తరిస్తున్నారు. ఇందులో అష్టదిక్పాలకులు ఉన్నారు. వీరంతా నేడు జగదేకవీరుడైన శ్రీవారి అర్ధాంగిని సేవించి తరిస్తున్నారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 23వ తేదీన ఉదయం సూర్య ప్రభ వాహనం, రాత్రి చంద్ర వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ ఏఈవో శ్రీ పార్థసారధి, సూపరింటెండెంట్ శ్రీమతి పుష్పలత, ఆలయ అర్చకులు ఇతర అదికారులు పాల్గొన్నారు.

## వైభవం... పంచమూర్తుల పురవిహారం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి ధ్వజారోహణం పురస్కరించుకుని శనివారం ఉదయం పంచమూర్తులు పుర విహారం వైభవంగా జరిగింది. ఆలయంలోని అలంకార మండపం వద్ద పరమేశ్వరుడు, గంగాభవానీ, పార్వతీదేవి ఉత్సవమూర్తులను దివ్యాభరణాలతో అలంకరించారు. పార్వతీ పరమేశ్వరులు దేదీప్యమానంగా దర్శనమిచ్చారు. ఇక శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మ ణ్యస్వామి, వినాయకుడు, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప ఉత్సవమూర్తులను కూడా విశేషంగా అలంకరించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య పంచమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరులు వెండి అంబారీపై... వినాయకుడు మూషిక వాహనం, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, భక్తకన్నప్ప, చండికేశ్వరుడు చప్పరాలపై అధిష్టించి పురవిహారానికి బయలుదేరారు. ఈ ఊరేగింపు రాజగోపురం గుండా సాగి మాడవీధుల్లోకి ప్రవేశించింది. దివ్యాభరణాలతో పురవీధుల్లో ఊరేగుతున్న గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని తిలకించ డానికి భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పి ంచి మొక్కులు తీర్చుకున్నారు. ఇక భక్తకన్నప్ప, వినాయకుడు, చండికేశ్వరుడు, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వీరిని అనుసరించారు. పంచమూర్తుల పురవిహారం సందర్భంగా పురవీధుల్లో వివిధ కళారూపాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలయకార్యనిర్వహణాధాకారిటి.బాపిరెడ్డి,ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**బ్రహ్మోత్సవాలలో నేడు:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజైన ఆదివారం రాత్రి శ్రీకాళహస్తీశ్వరుడు భూత వాహనం పైనా... జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు శుక వాహనం పైనా పురవిహారం చేయనున్నారు. పరమేశ్వరుడు భూత గణాధిపత్యం చెలాయిస్తూ భూత వాహనంపై ఊరేగుతారు. జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు తన సుకుమార తనానికి చిహ్నంగా చిలుక వాహనం అధిరోహించి పురవీధుల్లో విహరిస్తారు. ఇక ఉదయం పరమేశ్వరుడు సూర్యప్రభ వాహనం, పార్వతీదేవి అమ్మవారు చప్పరంపై ఊరేగనున్నారు.

**నేడు భూత రాత్రి:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ముక్కంటి ఆలయంలో మూడవ రోజైన ఆదివారం రెండవ తిరునాళ్లు, భూతరాత్రి నిర్వహిస్తారు. భూతరాత్రి అంటే క్షీర సాగర మధనంలో భాగస్వామి అయిన భూత గణాలు శివ సాన్నిధ్యంలో ధ్వజాన్ని ఎగుర వేసే రాత్రి. ఇక దేవతాగణాలు క్షీర సాగర మధనంలో భాగంగా రెండవ రోజున శివ సాన్నిధ్యంలో ధ్వజాన్ని ఎగుర వేసే రాత్రిని దేవరాత్రిగా పిలుస్తారు.

## మంత్రి పెందుర్తి వెంకటేష్ కు స్వాగతం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా ఏర్పాట్లను పరిశీలించడానికి శనివారం శ్రీకాళహస్తికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి పెందుర్తి వెంకటేష్ కు ఎంజీఎం గ్రూప్ డైరెక్టరు గుడ్లూరు మయూర్ కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి పెందుర్తి వెంకటేష్ ను గుడ్లూరు మయూర్ కుటుంబ సభ్యులు తమ ఇంటికి ఆహ్వానిం చారు. అక్కడే ఆయనకు విందు ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో ఎంజీఎం చైర్మన్ గుడ్లూరు మల్లిఖార్జున నాయుడు, డీయస్పీ నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారాలు నమ్మొద్దు

**విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ :** ఏపీపీఎస్సీ గ్రూప్ - 2 పరీక్షలు వాయిదా వేశారని పలు సామాజిక మాధ్యమాల ద్వారా గ్రూప్ -2 మెయిన్స్ పరీక్షలు వాయిదా అని సర్క్యులేట్ అవుతున్న వార్త అవాస్తవమని ఏపీపీఎస్సీ నుండి అందిన సమాచారం మేరకు గ్రూప్ -2 పరీక్షలు యథావిధిగా జరుగుతాయని తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ ప్రకారము యథావిధిగా గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు నేడు (ఆదివారం) జరుగుతాయి తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకోబడతాయని ఆ ప్రకటనలో హెచ్చరించారు.

## బహిరంగ మూత్రవిసర్జన జరకుండా చర్యలు చేపట్టండి: కమిషనర్ ఎన్.మౌర్య

**విశాలాంధ్ర - తిరుపతి:** నగరంలో బహిరంగ మూత్ర విసర్జన జరగకుండా, జన సమ్మర్థం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని నగరపా లక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరం లోని చిన్న బజారు వీధి, చింతకాయల వీధి, రామచంద్ర పుష్కరిణి, పల్లివీధి, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో శనివారం కార్పొరేటర్లు నరసింహాచారి, రేవతి, హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో బహిరంగ మూత్ర విసర్జన జరగకుండా తగినన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ముఖ్యంగా నగరంలో రద్దీ ఎక్కువగా ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నామని అన్నారు. అలాగే స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు ప్రజల సహకారం అవసరం అన్నారు. నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పలు చోట్ల మరుగుదొడ్లను పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్

ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.మధు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## గెనిసిగడ్డలకు పుట్టినిల్లు కొల్లగుంట

**చేమ,గనిస సాగు ఇక్కడ ప్రత్యేకం**

**విశాలాంధ్ర - కార్వేటినగరం :** కూరగాయల్లో గడ్డం సాగుకు కొల్లగుంట పెట్టింది పేరు. చీమ గడ్డ,గినిస గడ్డ ఏ గ్రామంలో సీసన్ బట్టి ఏడాది పొడవున పండిస్తూనే ఉంటారు. ఇక్కడ రైతుల కేవలం ఈ గడ్డలను అత్యధికంగా సాగు చేస్తారు. కొల్లగుంట గ్రామం కార్వేటినగరం మండలంలో ఉంది. దశాబ్దాలుగా ఇక్కడ గడ్డల సాగుకే ప్రాధాన్యం ఇస్తుండడంతో వ్యాపారస్తులు పొలం వద్దకే వచ్చి సరుకు కొనుగోలు చేస్తుంటారు. తిరుపతి,పుత్తూరు,తమిళనాడులోని అరక్కోణం ,తిరుత్తని వ్యాపారస్తులు ఎక్కువగా కొనుగోలు కోసం ఇక్కడికి వస్తుంటారు. మరికొందరు రైతులు అయితే వారే స్వయంగా తమ పంటను నగిరి,పలిపట్టు,పొద్దుటూరు వారపు సంతలకు తరలించి విక్రయి స్తుంటారు. - నేల అనుకూలం ఇక్కడ నేల స్వభావం గదుల సాగుకు ఎంతో అనుకూలం అలాగే రైతులకు మార్కెట్ సౌకర్యం ఉంది. దీంతో అధిక శాతం మంది రైతులు గడ్డల సాగునే ఎంచుకున్నారు. కుశస్థలి నది ఆనుకొని గ్రామం ఉండడంతో నీటి సమస్య లేదు. గడ్డల సాగుకు రోజు మార్చి రోజు నీరు అందించాలి. అది వరితో పోలిస్తే తక్కువ నీళ్లు అవసరం. ఇక్కడ వరి కన్న గినిస గడ్డలు ఎక్కువ లాభాలు వస్తుండడంతో రైతులు వాటి సాగుకే మొగ్గు చెబుతున్నారు

గినిస సాగులో లాభాలే వరి వేరుశనగ సజ్జ వంటి పంటల కంటే గడ్డల సాగకు పెట్టుబడులు తక్కువ, ఆదాయం ఎక్కువ. అన్ని రకాల వాతావరణ పరిస్థితు లలోనూ గడ్డలు పండుతాయి. నష్టం కూడా పెద్దగా ఉండదు వీటికి కూడా ఎక్కువగా 10 గంటలలో పంట సాగు చేస్తే 15వేలు ఖర్చు అవుతుంది. పంట ఐదు నెలలకు వస్తుంది. బస్తా 800 రూపాయలు దాదాపు 15000 ఖర్చు పెడితే పెట్టుబడులతో పాటు 50వేలు రూపాయలు ఆదాయం వస్తుందన్నారు.